

## నీటి మీద చిత్రం!

నీలాల నీళ్లు, మెరిసే సూర్యకిరణాలు కలిశాయంటే ఏదో ఒక ఇంద్రజాలానికి తెరతీస్తాయి. రెప్పపాటులో ఎన్నో చిత్రాలు జరిగి మరుగవుతుంటాయి. ఆ క్షణాన్ని కళ్లు పసిగట్టాయంటే మనోఫలకం మీద ముద్దరేస్తాయి. అదే కెమెరా కన్ను చూసిందంటే... ఇదిగో ఇలా వింతకు సాక్ష్యమవుతుంది. వియత్నాం దేశంలోని ఫు యెన్ ప్రావిన్స్ తీర ప్రాంతం యాంచోవీ చేపలకు ప్రసిద్ధి. మే నుంచి జూలై నెలల మధ్యలో పుష్కలంగా దొరికే ఈ మత్స్యాల కోసం సాగరం మీద పెద్ద వలలు వేస్తారు జాలర్లు. బోట్లను పెనవేసుకున్న ఆకుపచ్చని ఆ వలలే సూర్యకాంతిలో ఇలా పెయింటింగ్‌లా దర్శనమిస్తున్నాయన్నమాట!